## కలగూరగంప



# సదా సదా భగవత్కృప

'ప్రవాసి'

సరైన సాధకులూ మహాత్ములూ సర్వకాల సర్వావస్థల్లోనూ ఈశ్వరకృపనే సందర్శిస్తారు. ప్రసిద్ధ మహాత్ములు ఉస్మాన్ హైరీ ఒకరోజు నగరం వీధిలోంచి నడిచి వెడుతున్నారు. ఓ రెండంతస్తుల మేడమీద నించి పరిచారిక కిందకి చూడకుండా పైనించి బుట్టెడు బూడిద పారపోసింది. ఆ బూడిద పూర్తిగా మహాత్మ హైరీ తలమీద దుస్తులమీద పడింది. హైరీ ఏ మాటామంతీ లేకుండా జుట్టూ బట్టలూ దులుపుకుని "ప్రభో మీ అనన్యకృపకి ధన్యవాదాలు" అంటూ చేతులు మోడ్చి ఈశ్వరునకు నమస్కరించి ముందుకు నడిచిపోతున్నారు.

ఈ వ్యవహారమంతా చూస్తూ హైరీ వెంటనడుస్తున్న ఒక వ్యక్తి పట్టలేక "అట్లాంటి బుద్ధిలేని పనిచేసిన దాసికి బుద్ధి చెప్పక తమరు ఇంతటి ఇబ్బందిలోనూ ఈశ్వరుడికి ధన్యవాదాలు అర్పించడానికి కారణమేమిటి?" అని ప్రశ్నించాడు.

"నాయనా! నేను దారుణ నరకాగ్నిలో కాల్చబడడానికి యోగ్యుడ్ని కానీ కరుణించి నా ప్రభువు బూడిదతోనే సరిపెట్టారు. అందుకని పరమోదారుడైన పరమాత్ముడికి ధన్యవాదాలర్పిస్తున్నాను" అన్నారు హైరీ నిర్లిప్తంగా.

(అజ్మీర్ దర్గాలో ఆబూమియ్యానించి విన్న కథ)


| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

**ఉచితంగా పాల్గొనండి!**

**8.5 లక్షల బహుమతులు గెలుచుకోండి**

| | | |
|---|---|---|
| | | 10 |
| | 9 | |
| 8 | | |

**స్పెషల్ బహుమతులు :** మారుతికారు, హీరోహోండా మోటర్ సైకిల్, చేతక్ స్కూటర్, కలర్ టీ.వి. ఫ్రిడ్జ్, ఎయిర్ కూలర్, వాషింగ్ మెషీన్,

**కన్సొలేషన్ బహుమతులు :** కామెరా, టూ-ఇన్-వన్, ఫ్యాన్, బంగారుగొలుసు, చీరలు, గడియారం.

పైన చూపించిన విధంగా 5 నుండి 13 వరకు గల అంకెలను ఒక్కసారి మాత్రమే ఉపయోగించి తొమ్మిది గళ్ళని నింపాలి. అలా నింపిన అంకెల మొత్తం అడ్డంగానో, నిలువుగానో, కుడినుంచో, ఎడమనుంచో ఎటువైపు కూడిన మొత్తం 27 రావాలి. ఈ మాజిక్ గళ్ళని పూర్తి చేసి పోస్టు కార్డుపైనో, ఇన్‌లాండ్‌లెటర్‌లోనో, తెల్లకాగితంపై వేసి కవరులోనోపెట్టి పది రోజులలోగా అందేలాగ ఈ క్రింది అడ్రస్‌కు పంపించండి. ముందు చేరే 2000 ఎంట్రీలకు ఆటోమేటిక్ కామెరా బహుమతిగా పంపబడుతుంది.

**YUVARAJ BHAWAN (S) P. O : LALBIGHA (GAYA)**